


రచన :

శిలపరసెట్టి వీరభద్రం


లేదు. అలాగని వూరుకుందామా అంటే రేపు వీధిలో నలుగురూ నాల్గువిధాలుగా నావాడే చెల్లెలిని......కు అని అనుకుంటుంటే ఆ అవమానం ఎవరికి?” అని భార్య అంటూవుంటే కోపం నిలువునా నిగ్గపోయింది.

“ప్రొద్దుటి నుంచి లక్ష్మి కనపడ్డంలేదు. కనపడకుండా వుందండి” అని అప్పుడే వచ్చిన భర్తతో అంది భార్య సరళ.

“ఏం ఎలా కనపడకుండా పోతుంది. వంటింట్లో బాగు లేదేమో కనుక్కొలేకపోయావు. నన్నడిగితే నాకేం తెలుస్తుంది?”

“అవున్లెండి. మీకేం తెలుస్తుంది? మీ నాటకాలు మీ వేసాలే కాని యింట్లో వాళ్ళ గొడవ మీ కక్కరలేదు. పదిరోజులైంది. విశాఖపట్నంలో నాటకం వెయ్యడానికి వెళ్ళి, నిన్ననగా వచ్చారు. ఇంట్లో బియ్యం అయిపోవచ్చాయి. పాలవాళ్ళకు, కూరగాయలమ్మికి బాకీలు పెరిగిపోయాయి. యీ విషయాలేమైనా చూస్తున్నారా?”

“ఇంటికి వచ్చిరావడంతో యిలా లంకించుకున్నావేమిటి? చూడూ రేపు అనకాపల్లిలో “త్యాగి” డ్రామా వేస్తున్నాము. వారంరోజులవరకు రాను, యింట్లోకేమైనా కావలిస్తే చెప్పు. బజారుకువెళ్ళి పట్టుకొస్తాను. అన్నట్టు లక్ష్మి కనపడదేమి?”

“ఎలా కనపడుతుంది. చేసిన పనికి సిగ్గులేక......అయినా ఆమెననవలసిన పనిలేదు. యుక్త వయస్సు వచ్చిన తరువాత పెళ్ళి లేకుండా ఎంత కాలం వుంటుంది? మామగారు బ్రతికుంటే ఆ అమ్మాయి వివాహం కానందుకు చిక్కి సగమయ్యే వారు. మీకు చీమ కుట్టినట్టయినా అనిపించడం

“ఏదో మంచి సంబంధం చూసి యిచ్చేద్దామని ఆలోచిస్తున్నాను. ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పుడు అంతా శూన్యంగానే కనపడుతూ వుంటుంది. ఇంతలోనే యిలాంటి అవినీతి కార్యం మానరుస్తుందని తెలుసుకోలేకపోయాను.”

“ఏమిటలా ఆలోచిస్తున్నారు. భోజనానికి లేవండి. వ్యవహారం అట్టే ముదరలేదు. ఇప్పుడు రెండు మాసాలు గడిచాయి కాబట్టి కాస్త మంచి సంబంధం త్వరగా చూడండి. మీరు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే చాలా అప్రతిష్ట పాలవుతా”మని భర్తని హెచ్చరించింది సరళ.

౨

“వదినా! అన్నయ్య వున్నంతసేపూ నన్ను గదిలో దాక్కొమన్నావెందుకు?”

“అది అంతా వేరేసంగతి నీకు తెలియదు. నా పెండ్లినాటికి నీ వయస్సు పన్నెండు సంవత్సరాలు. అప్పుడే నీకుకూడా పెండ్లి చేయాలని మీ నాన్నగారు చాలా ప్రయత్నించినట్టు అప్పటి ఆయన మాటలనుపట్టి నేను తెల్సుకున్నాను. ఏది ఆగినా కాలం మనకోరకు ఆగదు గదా? ఆరు సంవత్సరాలు గడిచాయి. అత్తమామలు స్వర్గస్థులైనారు. వారుంటే యీబాధ నాకు లేకపోయేది. లోకులంతా నన్ను అంటారు కాని ఆయన్నెవరూ అన

రు. ఆ విషయా న్నాయనతో ఎన్నిసార్లు మొత్తుకున్నా ఆయన ఎప్పటికప్పుడు చూదాము అనడమే కాని గట్టిగా బాధ్యతతో కూడిన ప్రయత్నం చేసినట్టు కనపడదు. ఇలా వూరుకుంటె నీకు పెండ్లి జరుగుతుందనే ఆశ కనపడదు. ఈ విషయమై మూడు రోజులనుంచి తీవ్రంగా ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చాము. అదే ఆయనతో చెప్పి పంపించాను."

౩

నెలరోజులు గడిచాయి. లక్ష్మికి వివాహం జరిగింది.

కాని చెల్లెలివివాహం యిహాళీ కాకపోయినా యింకోటి కాదేనా బయటపడుతుంది దేవా అని భయంతో భార్యని పిల్చాడు.

"నాలుగైదురోజులలో పిల్లని తీసుకువెళ్ళడానికి వాళ్ళు వస్తారు. అసలు రహస్యం బయటపడుతుందని నాకు బెంగగా వుంది. ఏమిటి మార్గం?"

"లక్ష్మి తెలిసిన మగవారైన మీకే మార్గం తెలియకపోతే ఆడదాన్ని నాకేం తెలుస్తుంది? అయినా ఆమెనే పిల్చి అడగండి" అంది చిరునవ్వుతో.

"చాలు, యింక దాని మొహం చూస్తే మహాపాపం కూడాను. తల్లి కడుపుని చెడపుట్టింది. చెల్లెలని చెప్పుకోనడం కూడా సిగ్గు. ఏ మందో మాకో యిప్పించి నీవే లేదనిపించు ఆ కాస్త పని. ఏం?"

"ఆమాత్రం మాట మీరంటారని నాకు తెలుసు; అందుకనే స్వయంగా నేనే మందిస్తున్నాను."

"ఏమి టామందు?"

"కల్పన అని యిదొక క్రొత్తరకం మందు."

"ఏమిటీ నీవు వైద్యంకూడా చేస్తావన్నమాట."

"ఆహా! కల్పితరోగాలే వచ్చినా నేను గ్యారంటీగా బాగుచేస్తాను."

"అయితే మా లక్ష్మికి గర్భం నీవు కల్పించిందన్నమాటే?"

"మరేమిటనుకున్నారు" అంటూ ఆమె అక్కడనుంచి చిరునవ్వుతో ఒత్తిగిలింది.

# హాస్యం

పల్లెటూరి మనిషి ఫోటోగ్రాఫరుతో:

"ఏమండీ చిన్నసైజు ఫోటోకి ఎంతడు తీస్తారు?"

"ఒరిజినలు మూడురూపాయిలు; కాపీ ఒక్కొంటికి పన్నెండణాలు."

"అయితే ఒక కాపీ తీయించండి. ఒరిజినలు భరించడం కష్టం."

—కె. [illegible]

• • •

"అమ్మా! బోగంది అంటే ఎవరే?" "మొగుడు లేనిది."

"అయితే అమ్మమ్మకూడా నన్నమాట!"

—వి. బి. సత్యనారాయణ.

• • •

"నా కింక జీవితంలో ఒకే నిర్ణయం. నువ్వు నన్ను వివాహమాడకపోతే, నా పుడుటికి ఆజన్మ బ్రహ్మచర్యం రాసిపడేసి ఉండన్నమాటే!"

"పత్రి తెలివితక్కువగా మాట్లాడకు నేను నిన్ను పెళ్ళిచేసికోనంత మాత్రాన, నువ్వంటే ఇంకే యువతికీ నచ్చవని అర్థమెక్కడుంది?"

"అది కాదోయ్, నీకే నేను నచ్చకపోతే ఇంకెవరికి నచ్చుతానని?"

—వా. [illegible]మేశ్వరరావు

• • •

"ఏమిటి మహానుభావా! ఇదిగో వస్తున్నానని మరి కనిపించారు కారు!"

"ఆఁ, అలా వెళ్ళగానే రాజాగారు కనిపించి కారులో లాక్కుపోయారండీ!"

"రాజాగారు ఊళ్ళో ఎక్కడున్నారయ్యా స్వామీ!"

"రాజాగారంటే రాజాగారేనా ఏమిటి, యువరాజాగారు."

"అరే! ఆయన పెళ్ళికే కదటయ్యా రాజాగారు తరలి వెళ్ళారు?"

"ఓహోహా! నేనేమన్నా 'సత్యహరిశ్చంద్రుడి'ననుకున్నారా ఏమిటి, ఇలా కొరుక్కుతినేస్తున్నారు"?

—వ. మం. రావు.